టిడిపికి పెరుగుతున్న ఆదరణ : మాధవి

ప్రజాశక్తి-కడప అర్బన్ : కడప నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి డిప్యూటీ సిఎం అంజాద్ బాషా ఓర్వలేకపోతున్నారని టిడిపి కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి అన్నారు. బుధవారం తన స్వగృహంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కడప నగరాభివృద్ధి గాలికి వదిలేశారని విమర్శించారు. నగరంలో వైసిపి దౌర్జన్యాలు, అరాచకాలు చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. నగరంలో ఎక్కడ చూసినా టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. నగరంలోని ఏ వీధికి, ఏ సందుకి వెళ్లిన రోడ్లు, కాలువలు వేయలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓడిపోతానని అంజాద్‌బాషాకు భయం పట్టుకుందని తెలిపారు. మైనార్టీ మంత్రిగా ఉండి యాకూబ్ సాహెబ్ మసీదు శ్మశాన వాటిక గురించి ఇప్పటి వరకు అంజాద్ బాషా నోరు మెదపడం లేదని చెప్పారు. టిడిపి నాయకులపైన బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు.

'ఉక్కు' స్థలాన్ని పరిశీలించిన జపాన్ బృందం

హెలిప్యాడ్ వద్ద జెఎస్‌డబ్ల్యు బృందంతో జపాన్ పరిశీలకులు

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

మండల పరిధిలోని సున్నపురాళ్లపల్లి వద్ద కన్నెలూరు సమీపంలోని ఉక్కు పరిశ్రమ స్థలాన్ని జెఎస్‌డబ్ల్యు, జపాన్ బృందం పరిశీలించింది. బుధవారం ఉదయం స్టీల్ ప్లాంట్ వద్ద వారికి ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు స్వాగతం పలికి ఉక్కు పరిశ్రమ స్థలాన్ని చూపించారు. అనంతరం జెఎస్‌డబ్ల్యు, జపాన్ బృందం ముఖ్యమంత్రి మొదటిసారి వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ కు శంకుస్థాపన చేసిన విషయాన్ని, రెండవసారి జెఎస్‌డబ్ల్యు వారికే ఈ ఏడాది ఫిబ్రవరిలో శంకుస్థాపన చేసిన విషయానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. వైయస్సార్ స్టీల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ బి.బలరాం, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ డి.రామలింగేశ్వర, సైట్ మేనేజర్ కె.శాంతి స్వరూప్, డిఇఇ ఎస్.విజయశంకర్‌రెడ్డి జెఎస్‌డబ్ల్యుకు కేటాయించిన స్థలాన్ని, ఇక్కడి పరిస్థితుల గురించి వివరించినట్లు సమాచారం. స్థలాన్ని పరిశీలించిన బృందంలో జెఎస్ డబ్ల్యు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యోగేష్ షేడీ, డైరెక్టర్ కనకారావు, డిజిఎం వికాస్ కుమార్, జపాన్‌కు చెందిన మునియోసో నకటాని యమటో కోజియో, తోసియకి యోకోయమ, వైసిపి నాయకులు హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాలి : ఆవాజ్

ప్రజాశక్తి-కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న చాంద్ బాషా, ఫారుక్

పాలస్తీనా-ఇజ్రాయిల్ యుద్ధం ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకుని ఆపాలని ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చాంద్‌బాషా, ఫారుక్ హుస్సేన్ కోరారు. బుధవారం ఆవాజ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ 1945 రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ అధ్యక్షుడు హిట్లర్ 60 లక్షల మంది యూదులను అతి కిరాతకంగా హత్యలు చేయించి వారిని అంతమొందించారని తెలిపారు. కొంతమంది యూదులను ప్రాణభిక్షపెట్టి వదిలేశాడని పేర్కొన్నారు. 1947లో పాలస్తీనా ప్రజలు మానవతా దృక్పథంతో ఆ యూదులను తలదాచుకొనుటానికి దేశంలోకి అనుమతించి విశాల హృదయంతో వారికి స్థలాలు, ఇండ్లు కేటాయించి వారికి ఓ కొత్త జీవితం ప్రసాదించారని చెప్పారు. కానీ కృతజ్ఞత మరిచిన యూదులు పాలస్తీనా ప్రజల భూములు ఆక్రమించుకుని వారి ఉనికిని ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. పాలస్తీనీలను చిన్న పెద్ద అని చూడకుండా, ఆసుపత్రులలో రోగులు ఉంటారని కనికరం లేకుండా బాంబులు వేసి పాశవికంగా హత మారుస్తున్నారని తెలిపారు. పాలస్తీనా ప్రజలు సర్వం కోల్పోయారని చెప్పారు. ఇప్పటికే ఇరుదేశాలలో వేలాదిమంది చనిపోయారని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రజలు తమఇండ్లను కోల్పోయి నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ శత్రుత్వాలకు మానవతావాద పరిస్థితి చాలా భయంకరంగా ఉన్నదని, విద్యుత్,ఆహారం, నీరు,మందులు, గ్యాస్,దొరకక అక్కడ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకుని చర్చలు జరిపి ఈ యుద్ధం ఆపాలని కోరారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తార్, మాబుతారా, షరీఫ్, ఖాదర్ బాషా, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ మునుష్ మీనా

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు కేంద్రీయ విద్యార్థులు

ప్రజాశక్తి-కడప

రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు కడప కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు జె.తారక్ రామ్, విక్రాంత్, గమానవిత, ఆర్.కె.జెస్సికా ఏంజెల్ ఎంపికయ్యారు. ఈనెల 16వ తేదీన కడప నగరంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో కడప కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన క్రీడాకారులు పాల్గొని పతకాలు సాధించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కేటింగ్ పోటీలలో జె.తారక్ రామ్ బంగారు, సిల్వర్, బ్రాంచ్ మెడల్, విక్రాంత్ రెండు బంగారు, ఒక సిల్వర్, గమానవిత ఒక బంగారు, రెండు సిల్వర్, ఆర్.కె. జెస్సికా ఏంజెల్ మూడు బంగారు మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు నవంబర్ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు వైజాగ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో పాల్గొంటారు. విద్యార్థులను బుధవారం కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మునుష్ మీనా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో కూడా మంచి ప్రతిభను కనబరచి స్కూలుకి కాకుండా మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మోడీ మోసపు మాటలను ప్రజలు నమ్మరు

మాట్లాడుతున్న పుల్లయ్య

ప్రజాశక్తి-కడప: ఐదు రాష్ట్రాల్లో జరగబోయే, 2024లో రాబోయే లోక్సభ ఎన్నికల భయంతోనే ఈరోజు ఉద్యోగస్తులకు డిఎలు పెంచడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్మిక భాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తుల అవార్డులకు మోడీ బిస్కెట్ వేస్తున్నారని, మోడీ మోసపూరిత మాటలను ప్రజలు నమ్మరన్నారు. తొమ్మిది ఏళ్ల పరిపాలనలో కనపడని ఉద్యోగస్తులు ఎలక్షన్ల దగ్గర పడేసరికి కనబడ్డారా అని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్ అసలే లేదని విమర్శించారు. మీరు ఎన్ని మోసపూరిత మాటలు చెప్పినా, ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికలలో బిజెపికి ఘోర ఓటమి తప్పదని పేర్కొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-కడప : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి టైలరింగ్ కోర్సులో, 24వ తేదీ నుండి బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ కోర్సులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు 30 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు, ఈ ఉచిత శిక్షణను అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి కోరారు. 18-45 సంవత్సరాల లోపు వయసు కలిగిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఉద్యోగ మహిళలు పై తెలిపిన కోర్సులలో ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

21న శాంతి ర్యాలీ : సలావుద్దీన్

ప్రజాశక్తి-కడప అర్బన్ : పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఈ నెల 21న జరుగు శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని సంఘ సేవకులు, ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం వైవి స్ట్రీట్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ర్యాలీ రవీంద్ర నగర్‌లోని యుఎస్ మహల్ నుంచి ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై పాతబస్టాండ్, మహిళా డిగ్రీ కళాశాల, బ్లూ డైమండ్ హోటల్, పాత రిమ్స్ మీదుగా ఏడు రోడ్ల కూడలి చేరుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ముస్లింలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అందరూ హాజరై పాలసీన ప్రజలకు మద్దతు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఆశ్రయం కోసం వచ్చి పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ అమానుషంగా ఆ దేశాన్ని నాశనం చేస్తుందని మండిపడ్డారు. గాజాలోని ఆసుపత్రిపై దాడి చేసి వందల మంది అమాయక ప్రజలను అమానుషంగా హతమార్చారని మండిపడ్డారు.


మాట్లాడుతున్న సలావుద్దీన్

పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి-కడప అర్బన్

అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్‌పి సిద్దార్ధ్ కౌశల్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించి పోలీస్ సంక్షేమంలో తన ఉదారతను చాటుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి తీసుకున్న చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా పోలీస్ అధికారుల సంఘం తరపున ఎస్‌పి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కల్పతరువు పోలీస్ వెల్ఫేర్ స్టోర్‌లో సరుకులపై ప్రస్తుత రాయితీకి అదనంగా పది శాతం రాయితీ కల్పించారు. పుష్పగిరి పోలీస్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్‌పై అదనంగా పది శాతం రాయితీ ఇవ్వనున్నారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ప్రముఖ నిపుణులైన వైద్యులచే తక్షణమే ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఉచితంగా మందులు అందచేస్తారు. ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో ప్రస్తుత అద్దెలో పది శాతం రాయితీని ప్రకటించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న 'హ్యాపీ కిడ్స్ స్కూల్'లో అమరులైన పోలీస్ సిబ్బంది పిల్లలకు వంద శాతం ఫీజులో రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు పోలీసు వితరణ నిధి నుంచి అందిస్తున్న ప్రస్తుత రూ.2 లక్షల సాయాన్ని రూ.2.5 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. విధులపట్ల అంకిత భావంతో పనిచేసే కానిస్టేబుల్ స్థాయి నుండి ఎఎస్ఐ స్థాయి సిబ్బందిని అభినందించి ప్రశంశా పత్రాలు, నగదు రివార్డులు అందచేసే కార్యక్రమాన్ని చేపట్టారు. సమావేశంలో ఎఎస్.పి(అడ్మిన్) తుషార్ డూడి, ఎఆర్ డిఎస్‌పి బి.రమణయ్య, డిపిఒఎఒ జ్యోతి, ఆర్ఐలు వీరేష్, సోమశేఖర్ నాయక్, శ్రీశైలరెడ్డి, ఆనంద్, శివరాముడు, ఆర్ఎస్ఐ రామస్వామి రాజు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో వైద్య సౌకర్యాలపై కమిషనర్ ఆరా

ప్రజాశక్తి-కడప అర్బన్

రిమ్స్‌లో వైద్య సౌకర్యాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల పురోభివృద్ధిపై కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ ఆరా తీశారు. బుధవారం రిమ్స్‌లో పర్యటించారు. రిమ్స్‌లో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను, ఐపి విభాగముల హాస్పిటల్ సిబ్బంది, ఏపీ ఎంఎస్ఐడిసికి సంబంధించిన అధికారులతో కలిసి పరిశీలించారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్మిస్తున్న నిర్మాణ పనులను, బ్లాకులను పరిశీలించారు. ప్రతి ఒక్క ఫ్లోర్‌కి ఎన్ని గదులు ఏర్పాటు చేస్తున్నారన్న విషయాల గురించి అధికారులతో చర్చించారు. ప్రతి ఒక్క ఫ్లోర్ లోను లైట్లు, మరుగుదొడ్లను, ఫైర్ ఎమర్జెన్సీ సిస్టంలను పరిశీలించారు. కార్యక్రమంలో రిమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతరం నాణ్యమైన విద్యుత్

- ఎస్ఇ ఎస్.రమణ

ప్రజాశక్తి-కడప

రూరల్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయాలు అధికంగా ఉన్నాయని, లైన్లో తిరిగి సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మతులు చేసి విద్యుత్ అంతరాయాలను అరికట్టి నిరంతర నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు, వినియోగదారులకు అందించాలని ఎస్ఇ ఎస్.రమణ పేర్కొన్నారు. బుధవారం కడప డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో కడప డివిజన్ పరిధిలోని కడప, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, చెన్నూరు, వల్లూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులతో ప్రగతిపై జిల్లా విద్యుత్ శాఖ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వినియోగదారుని ఎల్‌టి లైనులో పని కోసం దరిదాపు రెండు వేలమంది వినియోగదారులకు విద్యుత్ అందించే 11 కెవి ఫీడర్ ఆఫ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధంగా చేయడం వల్ల వేల మంది వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. అధికారులు, సిబ్బంది విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటు, విద్యుత్ ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆదేశించారు. ఒకటికి రెండుసార్లు చెప్తాను, మూడవ సారి చెప్పేది ఉండదు చర్యలు తప్పవని అధికారులను గట్టిగా హెచ్చరించారు. సమావేశంలో కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యల్ నరసింహ ప్రసాద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు, ఏఈలు, జేఈలు, అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఇ రమణ

అప్పర్‌భద్రతో 'కెసి'కి ముప్పు

- బ్రిజేష్ ట్రిబ్యునల్‌తో జిల్లాకు 'గండి'
- జిల్లా ప్రాజెక్టుల సమీక్షకు దిక్కులేదు
- అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణేది?
- కృష్ణాజలాల పునఃపంపిణీ రాష్ట్ర స్థాయి సదస్సులో పలువురు వక్తలు

అభివాదం చేస్తున్న వివిధ పార్టీల నాయకులు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ఎగువ రాష్ట్రమైన కర్నాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుతో కెసి కెనాల్, తుంగభద్ర హైలెవల్, లోలెవల్, చిత్రావతి ప్రాజెక్టులకు ముప్పు ఎదురు కానుందని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం కడప నగరంలోని వైఎస్‌ఆర్ ఆడిటోరియంలో కృష్ణాజలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్, రాష్ట్ర భవిష్యత్, సీమ ప్రాజెక్టులపై చర్చ పేరుతో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దక్షిణాదిలో బిజెపి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అడ్డదిడ్డంగా వ్యవహరిస్తోందన్నారు. ఎగువ రాష్ట్రమైన కర్నాటకలో అప్పర్‌భద్రను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే గాకుండా రూ.ఆరు వేల కోట్లను కేటాయించడంపై సీమలో భయాందోళనలు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గమైన పులివెందులలోని సాగునీటి ప్రాజెక్టులకు తీవ్రమైన ఎద్దడి ఎదురుకానుందని తెలిపారు. ఇది చాలదన్నట్టుగా తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో కృష్ణాజలాలను పునఃపంపిణీ చేయాలనే పేరుతో బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు వేయడం దుర్మార్గమని తెలిపారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో ఉండగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడం విస్మయం కలిగిస్తోందన్నారు. కృష్ణా జలాలను పునఃపంపిణీ చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్ట పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కృష్ణా జలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసే అభిలషణీయం ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను నిలదీశారు. కేంద్ర ఏజెంటుగా వ్యవహరించడం మానుకుని ప్రజల ప్రయోజనాలను పరిరక్షించాలని హితవు పలికారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలైన వైసిపి, టిడిపి దొందూదొందేనంటూ వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాయలసీమ వ్యాప్తంగా చర్చ నడిచేలా కార్యాచరణకు రూపకల్పన చేస్తామన్నారు. కడప నడిబొడ్డున రాయలసీమ డిక్లరేషన్ పేరుతో ప్రగల్బాలు పలికిన దొంగల్లారా ఏమైంది మీ చిత్తశుద్ధి అని పరోక్షంగా బిజెపి నేతలనుద్దేశించి విమర్శ నాస్త్రాలు సంధించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతు నెత్తిన రూ.75 వేల అప్పు ఉండగా, రాష్ట్రంలో 2.45 లక్షలు అప్పు ఉందన్నారు. రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉండగా, కౌలురైతుల ఆత్మహత్యలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని తెలిపారు. పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రానికి రాహు కేతువులుగా మారాయన్నారు. నీటిపారుదల రంగానికి ఏడు విధాలుగా అన్యాయం చేస్తున్నాయని ఏకరువు పెట్టారు. జిఎన్ఎస్ఎస్ పరిధిలో గండికోట, సర్వరాయసాగర్, వామికొండ, పైడిపాలెం, గండికోట లిఫ్ట్, చిత్రావతి, తుంగభద్ర హైలెవల్, లోలెవల్ తదితర ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ కృష్ణా జలాల పున:పంపిణీతో రాయలసీమ ఎడా రిగా మారుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయా లకు అతీతంగా పోరాటం చేయాలన్నారు. రైతు నేత దశ రథరామిరెడ్డి మాట్లాడుతూ 30 ఏళ్లు అధికారంలో కొనసాగాలనే ఉద్దేశంతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడం తగదని హెచ్చరించారు. మీ రాజకీయ, వ్యక్తిగత ఆస్తుల పరిరక్షణ కోసం రాష్ట్రాన్ని బలి చేయాల నుకోవడం అన్యాయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీచే అవకాశాలు ఉన్నాయనే అంచనాతో దిగువ రాష్ట్రాల హక్కులను బలిపెట్టడం అనుచితమన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ కంటెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్తే, ఆంధ్రప్రదేశ్ పాలమూరు ప్రాజెక్టుపై కంటెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్లకపోవడంలోని మతలబేమిటో తెలియడం లేదన్నారు. కృష్ణానదీ జలాల బోర్డును, ఎలక్ట్రిసిటీ బోర్డులను కర్నూలు నుంచి విశాఖ తరలించడం అర్థం లేని వ్యవహారమని తెలిపారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య రిజర్వాయర్ పునరుద్ధరణ సంగతి అటుంచితే మృతుల పరిహారానికి దిక్కులేకుండా పోయిందన్నారు. అనంతరం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు వనజ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జనచైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణ్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ ప్రసంగించారు. సదస్సుకు నగరంలోని సిపిఎం నాయకులు బి.నారాయణ, చంద్రశేఖర్, సిపిఐ నాయకులు చంద్ర, వెంకటశివ, పలువురు పుర ప్రముఖులు, ప్రజాసంఘాల నాయకులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రాణాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రయోజనాలపై జగన్ నోరు తెరిస్తే, ఈడి కేసుల్లో లోనికి వెళ్తారని టిడిపి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ద్వారకానగర్‌లో శ్రీనివాసరెడ్డి నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్‌లో అవినీతి జరిగిందని, అక్రమ కేసుతో చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో ఉంచారే తప్ప, ఒక్క రూపాయికి ఆధారాలు చూపలేకపోయారని చెప్పారు. యువత శిక్షణకు రూ, 370 కోట్లు ఖర్చయింది, శిక్షణ పొందిన యువత బయోడేటాలు ఇవ్వడం జరిగిందన్నారు. సిఐడి అధికారులు జగన్ కాళ్ళ కింద నలిగిపోతున్నారన్నారు. 2020లో కృష్ణా జలాలు ఇరు రాష్ట్రాలకు సరిసగం అని కెసిఆర్ అంటే, జగన్ నోరు మెదపక వచ్చారని ఆయన గుర్తు చేశారు. 2017లో కేంద్రం బ్రిసేస్ ట్రిబ్యునల్ పునర్ పరిశీలించాలని చెబితే చంద్రబాబు అడ్డుకున్నారన్నారు. కృష్ణాజలాల పున: పంపిణీపై కేంద్ర ప్రభుత్వం గజిట్ విడుదల చేసిందని దీనిపై జగన్ నోరుమెదపలేదన్నారు. టిడిపి హయాంలో వ్యవసాయానికి 63 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును జైల్లో ఉంచి, జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. జగన్ నిరంకుశ పాలనతో రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారులు రాక యువత ఉద్యోగ, ఉపాధి లేక తీవ్ర నిరాశతో ఉన్నారని చెప్పారు. సమావేశంలో కడప నియోజకవర్గ బాధ్యులు మాధవిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొజ్జ తిరుమలేష్, వంశీరెడ్డి, ఏటూరి లోకేష్ తోపాటు పలువురు టిడిపిలోకి సోమిరెడ్డి సమక్షంలో చేరగా, కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.

భువనేశ్వరిని కలిసిన హరికృష్ణ

ప్రజాశక్తి-కడప

భువనేశ్వరితో వికాస్ హరికృష్ణ

నారా భువనేశ్వరిని బుధవారం రాజమండ్రిలోని లోకేష్ క్యాంపు కార్యాలయంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్ర బాబు నాయుడు భయపెట్టిన తప్పుడు కేసులపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశించిన ఏ పనైనా సమన్వయంతో అందరినీ కలుపుకుంటూ ముందుకెళ్తామని తెలిపారు. రాక్షస పాలన అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఓటు అనే ఆయుధంతో ప్రజలందరూ బుద్ధి చెబుతారని తెలిపారు. ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మాని ప్రజలకు కావలసిన అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందించాలని కోరారు. లేకపోతే రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు.

పోలీసులను అభినందించిన ఎస్‌పి

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడాది కిందట నమోదైన గంజాయి కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్న కడప తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎన్.నాగరాజు (హెచ్‌సి 1132), కానిస్టేబుల్ వై.ఓబులేసు (పిసి 888)ని ఎస్‌పి సిద్దార్ధ్ కౌశల్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి కేసులో ప్రధాన నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారంట్ ఉండి తప్పించుకు తిరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు కడప డిఎస్‌పి ఎం.డి.షరీఫ్, తాలూకా సిఐ రాజా ఆధ్వర్యంలో హెడ్‌కానిస్టేబుల్ ఎన్.నాగరాజు, కానిస్టేబుల్ వై.ఓబులేసు ముమ్మరంగా గాలించడంతో ఎట్టకేలకు పట్టుబడ్డాడు. నిందితుడిని కడప నగరంలోని ఎక్సయిజ్ కోర్టులో హాజరు పరచగా కోర్టు జ్యుడిషియల్ రిమాండ్‌కు ఆదేశించింది. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని శ్రమించి అదుపులోకి తీసుకోవడం అభినందనీయమన్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

విలేజ్ క్లీనిక్‌ను పరిశీలిస్తున్న ఎంపిపి సురేష్

నేడు విలేజ్ క్లినిక్ ప్రారంభోత్సవం : ఎంపిపి

ప్రజాశక్తి-చెన్నూరు : పట్టణంలోని ఒకటవ వార్డులో కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం విలేజ్ క్లినిక్, రైతు భరోసా భవనం ప్రారంభోత్సవం జరగుతుందని ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, మండల వైసిపి కన్వీనర్ జిఎన్.భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భవన సముదాయాలను వారు పరిశీలించి మాట్లాడుతూ అదే రోజు 3వ సచివాలయ పరిధిలో భారతి స్కూల్ ఆవరణంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మండలంలోని ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలన్నారు.

సెలవులు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- పోరుమామిళ్ల టౌన్ : విద్యార్థులు దసరా సెలవులలో గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞాన వంతులు కావాలని విశ్రాంత డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మార్కరెడ్డి, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీమ్ వల్లి సూచించారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనం తో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రానిస్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, ఉపాధ్యాయులు పీర్‌బాషా పాఠకులు ఖదీర్ బాషా, ఖాజావలి, మునవర్, అయిమన్, లాస్య పాల్గొన్నారు.

అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-వల్లూరు: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వారి సౌజన్యంతో గ్రామీణ ప్రజలకు అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు బ్యాంకు మేనేజర్ నాగముని నాయక్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కుమారునిపల్లి గ్రామంలో ఎం.వి.రూలర్ కళాజాతర బృందం వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నందు బ్యాంకులో ఉండేటువంటి స్కీమ్స్, లోన్స్ గురించి ప్రధానమంత్రి సామాజిక భద్రతా పథకాల గురించి ఇన్సూరెన్స్‌ల గురించి పొదుపు సంఘాల గురించి గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాకారులు మ్యాజిక్ షో ద్వారా పాటల ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కుమార్, బ్యాంకు సిబ్బంది రవికుమార్ కళాజాత బృందం మహేష్, వినోద్ పాల్గొన్నారు.

కెఒఆర్‌ఎంలో ఫ్రెషర్స్ డే సంబరాలు

ప్రజాశక్తి-కడప అర్బన్: కెఒఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మొదటి సంవత్సరం డిప్లమా, ఇంజనీరింగ్, ఎంబిఎ విద్యార్థులను ఆహ్వానిస్తూ ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా సమాజానికి దోహదపడే అంశాలపై షార్ట్ ఫిలిం, స్కిట్, వ్యక్తిత్వ వికా సానికి దోహదపడేలా వివిధ కార్యక్రమాలు, ఫ్లాష్ మాబ్ డాన్స్ ప్రోగ్రామ్స్‌లలో విద్యార్థులు చాలా ఉత్సాహముతో పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ లికితరెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తాము ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ప్రిన్సిపల్, లావణ్య విభాగ అధిపతులు సభను ఉద్దేశించి తమ సందేశాలను వినిపించారు.

ఎస్‌పిని కలిసిన డిసిసి అధ్యక్షులు శ్రీరాములు

ప్రజాశక్తి-కడప : ఎస్‌పి సిద్ధార్థ కౌశల్‌ను ఆయన కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో, కడప నగరంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై దృష్టి ఉంచి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై. విష్ణుప్రీతంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చార్లెస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మధురెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన డిసిసి అధ్యక్షులు శ్రీరాములు, ఇతర నాయకులు

అన్నదానం చేస్తున్న గంజికుంట రఘురామయ్య

చౌడేశ్వరిదేవి ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - కడప

నగరంలోని ఎర్రముక్కపల్లి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో బుధవారం అమ్మవారు శ్రీఅన్న పూర్ణాదేవి అలం కారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా గంజి కుంట రామమూర్తి జ్ఞాపకార్థం ఆయన సతీ మణి గంజికుంట చౌడమ్మ, కుమారుడు గంజికుంట రఘురామయ్య, కోడలు గంజికుంట ఆదిలక్ష్మి దేవి, మనవరాలు సాయివర్షిత, అల్లుడు సివి శ్రీనివాసులు, కుమార్తె వనజ, గునిశెట్టి సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంజికుంట చౌడమ్మ, రఘు రామయ్య మాట్లాడుతూ గంజికుంట రామమూర్తి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూంటామని తెలిపారు. అన్నదాన కార్యక్ర మంలో మహిళలు టేకూరి వేదవతి, కాల్వ ప్రభావతి, పూజల మంజుల, టేకూరి వాసవీలత, కాల్వ గౌరీ, కాల్వ దుర్గ స్వచ్ఛందంగా తమవంతు సహకారం అందించారు. కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ అధ్యక్షులు కళ్యా సుధాకర్, తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు మోతుకూరు సుబ్బరాయుడు,సంఘం గౌరవాధ్యక్షులు ఉమ్మడి శెట్టి సుబ్రమణ్యం, వెలగండ్ల సుబ్బరాయుడు, వెలిగండ్ల సుబ్బయ్య, దొండ్ల వెంకటరమణ, బోళిశెట్టి వెంకటస్వామి, పల్లా వెంకటసుబ్బయ్య, యర్రముక్కపల్లె శ్రీ చౌడేశ్వరిదేవి కార్యవర్గ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పశు సంవర్ధక శాఖలో..

సగం రాయితీతో యూనిట్లు

ప్రజాశక్తి - చాపాడు

గ్రామీణ ప్రాంతంలోని పశుపోషకులకు 50శాతం రాయితీతో గొర్రెలు, మేకలు, కోళ్ల యూనిట్లు మంజూరు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. జాతీయ లైవ్‌స్టాకు మిషన్ నిధులతో 2025-26 ఏళ్ల కాలపరిమితితో ఔత్సాహిక రైతులు, నిరుద్యో గులను ప్రోత్సహించేందుకు ఈ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ యూనిట్లతోపాటు పశుగ్రాసం, దాణా తయారీలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అసంఘటితంగా ఉన్న పశుసంవర్ధక రంగాన్ని వ్యవస్థీకృత రంగంలోకి తీసుకురానున్నారు. పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తిని పెంచడానికి అవకాశాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. యూనిట్లలో భాగంగా వంద గొర్రెలు, అయిదు పొట్టేళ్లు ఉంటే, రూ.10 లక్షలు, 200 గొర్రెలు లేదా మేకలు, పది పొట్టేళ్ల యూనిట్‌కు రూ.20లక్షలు, గరిష్ఠంగా 500 గొర్రెలు లేదా మేకలు, 25 పొట్టేళ్లు లేదా మేకపోతులు ఉంటే రూ.కోటి యూనిట్‌కు గరిష్ఠంగా రూ.50లక్షలు రాయితీ ఉంటుంది. ప్రభుత్వంతోపాటు బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న ఈ యూనిట్లకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పశు వైద్యులు సూచిస్తున్నారు.

నేడు ఉపాధి పనులపై సమావేశం

ప్రజాశక్తి - దువ్వూరు

మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పనులపై 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గురువారం సమావేశం ఉంటుందని ఎంపిడిఒ ఎ.జగదీశ్వరరెడ్డి, ఎపిఒ డాక్టర్ వసంతకుమార్ తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో ఏర్పాటు చేశామన్నారు. మండ లంలోని ప్రజాప్రతినిధులు పాల్గొని సూచనలివ్వాలని కోరారు. సమావేశాన్ని ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నేపాల్ బాలికకు నగదు వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి నేపాల్ బాలికకు బుధవారం సుజాత థియేటర్‌లో రూ.5000నగదు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొడ్యూసర్ మంజునాథ్‌రెడ్డి మా ఊరు సినిమాలో బుల్‌రెడ్డి గా యాక్ట్ చేశారు. సినిమా విశ్రాంతి సమయంలో ప్రొడ్యూసర్ దగ్గరికి వచ్చి మామ బుల్‌రెడ్డి మామ సూపర్‌గా సినిమాలో నటించావు.. చేశావు ఒక సెల్ఫీ తీసుకుంటా మామా అని అడగడంతో.. ఆయన, సినీ హీరో ఆ బాలికకు నగదు, లగేజ్ బ్యాగ్ అందజేశారు. కార్యక్రమంలో రైతు బిడ్డ హరి, చంద్రమోహన్‌రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, పఠాన్, శివారెడ్డి పాల్గొన్నారు.

నగదును అందజేస్తున్న ప్రొడ్యూసర్, హీరోలు

రూ.1.46 కోట్లతో దేవాలయాల అభివృద్ధి

ప్రజాశక్తి - చాపాడు

నియోజకవర్గ పరిధిలోని మూడు గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి రూ.1.46 కోట్లు సిజిఎఫ్ నిధులు మంజూరు చేయించారు. మైదుకూరు మండల పరిధిలోని సుంకులవారిపల్లె గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణానికి రూ.40 లక్షలు, బి.మఠం మండలంలోని పలుగురాళ్లపల్లె పంచాయతీలోని జి.కొత్తపల్లి గ్రామంలో శ్రీరామ భజన మందిరానికి రూ.56 లక్షలు, మద్దిరెడ్డిపల్లె గ్రామంలో శ్రీరామ దేవాలయానికి రూ.50 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

క్రైం కార్నర్

చోరీ సొమ్ము స్వాధీనం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మిత్రద్రోహానికి పాల్పడి చోరీ చేసిన సొమ్మును త్రీటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సి.ఐ.నారాయణ యాదవ్ బుధవారం సాయంత్రం తెలిపిన సమాచారం మేరకు.. సత్యనారాయణ, గుండ మహేశ్వరరెడ్డి స్నేహితులు. శివాలయం రోడ్డులో బట్టల వ్యాపారం చేస్తూండేవారు. వ్యాపారం ముగిశాక ప్రతిరోజు బట్టల మూటలను మనోజ్‌రావు వీధిలోని గోడౌన్‌లో భద్రపరిచేవారు. ఎనిమిది సంవత్సరాల క్రితం సత్యనారాయణ తన వ్యాపారాన్ని తన సొంత గ్రామమైన ఆళ్లగడ్డకు మార్చుకున్నారు. అక్కడ వ్యాపారం సరిగ్గా జరుగకపోవడంతో నష్టాలు రాగా అప్పులవాళ్ల వత్తిడి ఎక్కువైంది. ఎలాగైనా అప్పులు తీర్చాలని నిర్ణయించుకుని సెప్టెంబర్21న రాత్రి గోడౌన్‌లో ఉన్న మహేశ్వరరెడ్డికి, అతని తమ్ముడికి చెందిన బట్టల మూటలను ఆళ్లగడ్డకు చెందిన ఆటో డ్రైవర్ శివప్రసాద్ సహాయంతో దొంగిలించి ఆళ్లగడ్డకు తరలించుకున్నారు. సిసి కెమెరాల ఆధారంగా ముద్దాయిలైన సత్యనారాయణ మహేశ్వరరెడ్డి నుండి చోరీ సొత్తు విలువను, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేశామని సిఐ తెలిపారు.

మాట్లాడుతున్న సిఐ నారాయణ యాదవ్

రబీ సాగు ప్రశ్నార్థకం

సాగుకు పొలాలు సిద్ధం - వర్షం కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రబీ పంట సాగు కోసం రైతులు విత్తనాలు ఎరువులు, సిద్ధం చేసుకున్నారు. వరుడు కరుణ చూపితే విత్తేందుకు రైతులు పొలాలను సిద్ధం చేసి ఉంచారు. తీవ్ర వర్షాభావంతో రబీ సాగు అవుతుందా లేదా అనే సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. అక్టోబర్ చివరి నాటికి రబీ సాగు కింద శనగ, ధనియాల పంట విత్తుతారు. అయితే ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే వర్షం వచ్చే సూచనలు కనిపించకపోవడంతో రబీ పంట ప్రశ్నార్థకంగా మారింది. ఏడాది సకాలంలో వర్షాలు కురవక ఖరీఫ్ పంట విస్తీర్ణం బాగా తగ్గిపోయింది. రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు పొలాలు దున్ని పంట సాగు కోసం సిద్ధంగా ఉంచుకున్నారు. గత నెలలో అక్కడక్కడా వర్షాలు కురిసినా పంటలు సాగు చేయడానికి పదును కాకపోవడంతో పంట సాగు చేయలేదు. వర్షం పడినప్పుడల్లా పొలాల్లో గడ్డి మొలకెత్తడంతో రైతన్నకు దుక్కులకే అధిక ఖర్చవుతుంది. గతంలో వర్షాలు సకాలంలో పడుతుండడంతో ఖరీఫ్ పంట కింద వేరుశనగ, పొద్దుతిరుగుడు సాగు చేసేవారు. ఈ పంట చేతికి అందిన తర్వాత అదే పొలంలోనే రబీ సాగు కింద శనగ, ధనియాలు సాగు చేసే వాళ్లు, కానీ ఈ ఏడాది వర్షాలు సరిగా పడకపోవడంతో రైతన్నకు నిరాశ కలిగించిందని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన పంటల బీమా అందాలంటే రైతు తమ పొలంలో ఏ పంట వేస్తే ఆ పంట ఇ క్రాపింగ్ చేయించుకోవాలి. ఇ క్రాపింగ్ చేయించుకున్న వారికి మాత్రమే బీమా వర్తిస్తుంది. పంట సాగు చేయకపోయినా దుక్కులకు రైతన్నకు ఎకరానికి రూ.5 వేలు వరకు అవుతుంది. పంట వేయకపోయినా రైతన్న మాత్రం సాగుకు ముందుగానే ఖర్చు చేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం పంట వేస్తే బీమా వర్తిస్తుంది. లేకపోతే వర్తించదనే నిబంధనలు రైతన్నకు నిరాశ కలిగిస్తున్నాయి.

అటకెక్కిన బిందు సేద్యం

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పులివెందుల నియోజకవర్గ పరిధిలో మైక్రో ఇరిగేషన్‌లో భాగంగా స్ప్రింక్లర్ల (బిందు సేద్యం) ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలన్న ఉద్దేశంతో చిత్రావతి రిజర్వాయర్ నుంచి కుడి కాలువను తవ్వారు. వైఎస్ఆర్ మరణించిన తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించక పనులు ప్రారంభం కాలేదు. ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అయినా వాటి గురించి ఆలోచించకపోవడం సర్వత్రా విమర్శలు వినిపి స్తున్నాయి. వైఎస్ఆర్ ప్రతి ఎకరాకు నీరు అందించాలనే సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రణాళికలను అమలు చేయకపోవడం వల్ల రైతన్న వర్షంపై ఆధారపడవలసి వస్తుంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన తండ్రి అనుకున్న పనులు పూర్తిచేసి ప్రతి ఎకరా తడిపితే రైతన్న వర్షం మీద ఆధార పడవలసిన అవసరం ఉండదు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని రైతులు కోరుతున్నారు.

పులివెందులలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



మాట్లాడుతున్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయ పతాకం ఎగరేందుకు కార్యకర్తలు, నాయకులు పట్టుదలతో పని చేయాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వేంపల్లెలో సమన్వయ కమిటీ కన్వీనర్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు కంచుకోట అన్నారు. ఇప్పటి వరకు 15 సార్లు సార్వత్రిక ఎన్నికలు, 2 సార్లు ఉప ఎన్నికలు జరగ్గా అందులో 13 సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని చెప్పారు. నియోజకవర్గంలో సింహ భాగం అభివృద్ధి కాంగ్రెస్ హయంలోనే జరిగిందన్నారు. పైడిపాళెం రిజర్వాయర్, లింగాల కెనాల్, గండికోట, చిత్రావతి ఎత్తిపోతల, జెఎన్‌టియు, ట్రిపుల్‌ఐటి, అంతర్జాతీయ పరిశోధన కేంద్రం, శిల్పారామం, రింగు రోడ్డు, భూగర్భ డ్రెయినేజీ, సిమెంటు రోడ్లు, పులివెందుల-కడప బైపాస్ రోడ్డు కాంగ్రెస్ హయాంలో జరిగినవని వివరించారు. వైసిపి పాలనలో పులివెందుల నియోజకవర్గంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సమన్వయ కమిటీ కన్వీనర్ నజీర్ అహ్మద్ చెప్పారు. సమావేశంలో వేలూరు శ్రీనివాసులురెడ్డి, ధృవకుమార్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, నరసింహరెడ్డి, ఉత్తన్న, శ్రీకాంత్, మహేంద్ర, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

దేవర సిరిబండి వెళ్లే మార్గంపై అపోహలు వద్దు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందులలో దేవర సిరి బండి వెళ్లే మార్గంపై అపోహలు అవసరం లేదని పులివెందుల బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, మాజీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ యార్వ వెంకట సుబ్బయ్య, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ పేర్కొన్నారు. బలిజ సంఘం సమావేశంలో బుధవారం వారు మాట్లాడుతూ మంగళవారం శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి సందర్భంగా పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం ఆయన అక్కడ మాట్లాడుతూ పులివెందులలో దేవర సిరివండి వెళ్లే మార్గం సంబంధించి మాట్లాడారని, పూర్తి విషయాలు తెలుసుకుని దానిపై మాట్లాడి ఉంటే బాగుంటుందని వారన్నారు. పులివెందుల అభివృద్ధిలో భాగంగా ఆంజనేయస్వామి గుడి వద్ద ఉన్న మార్గాన్ని అక్కడ కాంప్లెక్స్ కడుతున్నడంతో రోడ్డు మూసేశారనే అపోహలు అవసరం లేదన్నారు. ఈ విషయాన్ని ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి వెంటనే వాటిని పరిష్కరించాలని చెప్పామన్నారు. ఎలా సిరిబండి వెళ్లాలో అలాగే వెళుతుందని, దీనిపై రాజకీయం చేయవద్దని వారన్నారు. కాంప్లెక్స్ పూర్తయిన వెంటనే సిరి బండి వెళ్లేందుకు కూడా దారి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సాయి, తోటం శెట్టి హరికృష్ణ, సర్వేశ్వర, బత్తెన శేఖర్ ఉన్నారు.

వైఎస్ఆర్ కుటుంబంతోనే బలిజలకు న్యాయం

వేంపల్లె : వైఎస్ఆర్ కుటుంబంతోనే పులివెందుల బలిజలకు న్యాయం జరిగిందని రాయలసీమ కాపునాడు యువజన సంఘం అధ్యక్షుడు కావలి కృష్ణతేజ అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి బలిజలు టిడిపి వైపు ఉన్నారని చెప్పడం గర్హనీయమన్నారు. బిటెక్ రవి తన రాజకీయ జీవితంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి గాని, చిత్రపటానికి గానీ నివాళులర్పించిన దాఖలాల్లేవన్నారు. పులివెందులలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపి అవినాష్‌రెడ్డిల చొరవతో బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పులివెందుల బలిజలకు వైఎస్ కుటుంబ సభ్యుల పూర్తి సహకారం ఉందన్నారు. సమావేశంలో రాయల్ కాపునాడు అధ్యక్షులు గంగుల వీరాంజనేయులు, కడప పార్లమెంటరీ అధ్యక్షులు ఆకుల రవికుమార్, కడప పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు మెట్టాని హేమలత, కార్యదర్శి ఆలమూరు పెద్ద వీరయ్య, చక్రాయపేట అధ్యక్షులు మూర్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ప్రొద్దుటూరు పరువు బజారుకీడుస్తున్న ప్రవీణ్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

కవులు, రచయితలు, దేవాలయాలు, ఆధ్యాత్మికతకు, వ్యాపారానికి పేరుగాంచిన ప్రొద్దుటూరును తనను విమర్శించే ప్రయత్నంలో టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్‌రెడ్డి పట్టణ పరువును బజారుకీడుస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. రాజకీయ ప్రత్యర్థినైన తనను వ్యక్తిగతంగా విమర్శించే ప్రయత్నంలో అలా మాట్లాడుతున్నారని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుదవారం విలేకరుల సమావేశంలో పేర్కొ న్నారు. కేవలం నిరాధార ఆరోపణలైన మట్కా, గుట్కా మంగత్తై, ఇసుక దందా, భూముల ఆక్రమణ వంటి అసాంఘిక కార్యక్రమాలకు తాను పాల్ప డుతున్నానని, ప్రొద్దుటూరు వీటితో నిండిపోయిందని పత్రికా ప్రకటన లివ్వడం అజ్ఞానమన్నారు. ప్రతిరోజు ఒకే అంశంపై నిరాధార ఆరోపణలతో విమర్శించి, తనను బలహీనపరచి నాలుగు ఓట్లు సంపాదించాలనే యావ తప్ప ఏమీలేదన్నారు. తన వ్యక్తిగత రాజకీయ జీవితంలో ఎప్పుడూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడలేదన్నారు. తన జీవితం ఎప్పటికీ తెరిచిన పుస్తకమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రొద్దుటూరులో ఎప్పటికీ టిడిపి జెండా ఎగరనివ్వకుండా చేయడం తన రాజకీయ జీవిత లక్ష్యమని రాచమల్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, పద్మశాలీ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ ఛైర్‌పర్సన్ ఝాన్సీరాణి, పట్టణ మహిళాధ్యక్షురాలు కోనేటి సునంద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

ఉచితంగా 'ఉజ్వల' గ్యాస్ కనెక్షన్లు

ప్రజాశక్తి - చాపాడు

కేంద్ర ప్రభుత్వంఉజ్వల యోజన 2.0 ద్వారా దేశవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌తోపాటు గ్యాస్ స్టవ్ కూడా ఇవ్వనుందని దిలీప్ ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు చాపాటి రామ సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎలాంటి గ్యాస్ కనెక్షన్ లేని మహిళలు తమ రేషన్ కార్డు అందులో ఉన్న 18 సంవత్సరాల పైబడి ఉన్న ఇతర కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండాలన్నారు. ఈ ఫోన్ నెంబర్ ఇతరుల గ్యాస్ కనెక్షన్‌కు లింకు కాకుండా ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వారైతే కుల ధృవీకరణ సర్టిఫికెట్ జతపరచాలన్నారు.18 సంవత్సరాల పైబడిన మహిళల పేరు మీద మాత్రమే గ్యాస్ కనెక్షన్లు ఇస్తామన్నారు. కనెక్షన్ తీసుకునే మహిళలు 14 విషయాల పట్ల డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుందన్నారు. వివరాలకు గ్యాస్ ఏజెన్సీలో స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా 08564-278090 సంప్రదించవచ్చునని తెలిపారు.

గడ్డి వాములు దగ్ధం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని మల్లెల నాగేశ్వరరెడ్డికి చెందిన మూడు గడ్డివాములు బుధవారం మధ్యాహ్నం దగ్ధమయ్యాయి. బాధితుడు నాగేశ్వరరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పశువుల మేత కోసం దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చు చేశానన్నారు. ప్రమాద విషయాన్ని అగ్నిమాపక కార్యాలయానికి సమాచారమివ్వగా వెంటనే సిబ్బంది వచ్చి మంటలను ఆదుపు చేశారన్నారు. ఆ సమయానికే గడ్డి వాములు పూర్తిగా కాలిపోయాయన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

చంద్రబాబుకు మద్దతుగా నిలవండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో బాబుతో నేను, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, వెల్డింగ్ గైబు, అన్వర్ బాషా, నజీర్, దస్తగిరి, గౌస్ మోదిన్, షేక్షావలి, మురళి, మునేసులు, సంజీవ, ఐఎల్ చిన్న, నవీన్ రాయల్, జాకీర్, శ్రీనివాసుల్‌రెడ్డి, శంకర్, మునిస్వామి, ఫిలిప్, పుల్లన్న, రాజారెడ్డి, మహేంద్ర, మస్తాన్‌వల్లి, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని దుకాణాలు తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన దుకాణాలను ప్రొద్దటూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తొలగించారు. 'ప్రజాశక్తి' దినపత్రికలో ఆదివారం 'అనుమతుల్లేని దుకాణాలు.. పట్టని అధికారులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా డిఎంకు, ప్రజాశక్తి దినపత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

దొంగతనాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రొద్దుటూరు : దసరా సెలవుల్లో దొంగతనాల నుండి అప్రమత్తంగా ఉండాలని బుధవారం అదనపు ఎస్పీ ప్రేరణకుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్‌హెచ్‌యంఎస్ సేవలు ఉచితంగా ఏర్పాటు చేశామన్నారు. దసరా సెలవుల్లో ఇతర ప్రదేశాలకు వెళ్లేవారు ప్రొద్దుటూరు పోలీస్ కమాండ్ కంట్రోల్ నంబర్ 91211 00702, స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించి ఈ సేవలను పొందవచ్చున్నారు. వీలైతే ఆభరణాలు, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలన్నారు. ఆధ్యాత్మిక అవసరాలు ఇతర అవసరాల కోసం ఇళ్లు వదలి వెళ్లేటప్పుడు దొంగతనాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. ఇలాంటి సమయంలో అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న నంద్యాల వరదరాజులరెడ్డి

వర్షాభావంతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో వర్షాభావం వల్ల రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ మనుగడ కోసం ఆలోచిస్తుందే తప్ప.. రైతుల గురుంచి పట్టించుకోవడం లేదన్నారు. రైతులు ఆరుతడి పంటలు పండించుకొనుటకు గండికోట, మైలవరం జలాశయాల నుంచి కొంత నీరు వదలమని కలెక్టర్‌కు ఉత్తరం రాశానన్నారు. గతంలో చాలామంది ముఖ్యమంత్రులు పని చేశారని, వారికి జగన్మోహన్‌రెడ్డి విరుద్ధంగా చేస్తున్నారన్నారు. వేల కోట్ల రూపాయల ఖర్చుపెట్టి నిర్మించిన టిడ్కో గృహాలు నిరుపయోగంగా మార్చారన్నారు. సిఎం దోపిడీ దారులతో కలిసి రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు రైతుల పరిస్థితి బాగుండేదన్నారు. ఎన్టీఆర్, వైఎస్ హయాంలో రాయలసీమ కాలువల నిర్మాణం, ఆధునీకరణ చాలా బాగా జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులపై దృష్టి పెట్టి వారిని అదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, బాయుకాడి బాబు, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి నిరంతర కృషి

- ఎంపిపి దంపతులు చేరెడ్డి సావిత్రి, చెన్నకేశవరెడ్డి

ప్రజాశక్తి - మైలవరం

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సహకారంతో మండలంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంపిపి చేరెడ్డి సావిత్రి, వైసిపి నేత చెన్నకేశవరెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం మండల పరిధిలోని ఎ.కంబాలదిన్నె గ్రామంలో రెండు లక్షల యాభై వేల రూపాయలతో ఎంపిపి నిధులతో నూతనంగా బోరు వేసి, మోటర్‌తో గ్రామస్తులకు నీటి సమస్య తీర్చామని ఎంపిపి దంపతులు తెలిపారు. నీటి సమస్య తీర్చినందుకు గ్రామస్తులు ఎంపిపి సావిత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, మండల అసిస్టెంట్ ఇంజనీర్ సుధీర్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, లక్ష్మీరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మోటరు ఆన్ చేస్తున్న ఎంపిపి

అన్ని రకాల వసతులతో వైద్య సేవలు

ప్రజాశక్తి - చాపాడు

అన్ని రకాల వసతులతో గ్రామాలలో ప్రభుత్వం వైద్య సేవలను అందిస్తోందని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చిన్న గురువలూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమాన్ని ఎంపిపి టి.లక్షుమయ్యతో కలిసి ఆయన పరిశీలిం చారు. కంటి వెలుగు ద్వారా ఉచితంగా అద్దాలను పంపిణీ చేస్తున్నారన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను తిలకించారు. సీమంతం కార్య క్రమంలో వారు గర్భిణులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ యామిని, వైద్యులు రాజేష్‌కుమార్, ఓబులేసు, కావ్య మాధురి, ఎస్ఎస్ తేజ, వైద్య సిబ్బంది, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, మండల గృహ సారధుల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న ఎస్.నాగిరెడ్డి

సింహాద్రిపురం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లోమడ సర్పంచ్ పవన్‌చంద్రారెడ్డి కోరారు. మండలంలోని లోమడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగలింగాచార్యులు, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపిటిసి సభ్యుడు రాజా, కోవరగుంటపల్లి వైద్యులు స్రవంతి, కుమార్, మనస్విని పాల్గొన్నారు.

మైదుకూరు చేరుకున్న పరిరక్షణ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - చాపాడు

రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర బుధవారం మైదుకూరుకు చేరుకుంది. మైదుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి నాయకులు రాజుకు ఘన స్వాగతం పలికారు. శాలువా, పూలమాలతో సత్కరించి మద్దతు పలికారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకొని సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు భీమయ్య, నాగమోహన్, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సివి సుబ్బారెడ్డికి ఎంపీ నివాళి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైఎస్ కుటుంబ సమీప బంధువు చవ్వా వెంకట సుబ్బారెడ్డి మృతికి బుధవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైయస్ కుటుంబ సభ్యులకు సివి సుబ్బారెడ్డి పెద్ద దిక్కుగా ఉండేవారని, ఆయన లేని లోటు తీరనిదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసి వెంకటకృష్ణ మృతికి తులసిరెడ్డి..

చక్రాయపేట : సురభి మాజీ ఎంపిటిసి పాడే వెంకటకృష్ణ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిసిసి మీడియా చైర్మన్ నర్రెరెడ్డి తులసిరెడ్డి ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వెంకటకృష్ణ సొంత గ్రామమైన సురభి పంచాయతీలోనే వరికుంటపల్లె గ్రామంలో గురువారం అంత్యక్రియలు జరుపుతున్నట్లు బంధువులు తెలిపారు.

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు : దసరా సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా తంగతులు నిర్వహిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ సంఘ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు బుధ వారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఉన్న అన్ని యాజమాన్యాలు సెలవుల లో ఎలాంటి క్లాసులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE:: ADONI
O.S. NO. 328/2016

BETWEEN:
Jaheda Khatoon. ...Plaintiff
...Vs...
Waheeda Khatoon and 14 others. ...Defendants
To:
D10. Roqiyah D/o. Late. Shafiullah,
D11. Samiullah S/o. Late. Shafiullah,
D12. Rashida D/o. Late. Shafiullah,
D13. Shakira D/o. Late. Shafiullah,
D14. Rahima D/o. Late. Shafiullah,
All are Residents of H.No. 7/248,
Ravindra Nagar, Kadapa District.

The above-named Plaintiff has filed the above suit for Injunction. The plaintiff has filed an I.A. No. 588/2022 for adding of the legal heirs of Late. Waheeda Khatoon W/o. Late. Shafiullah (D.1) on her death and the same petition was allowed by making you as defendants. The case is now posted for appearance of you on Dt: 30/10/2023. You are hereby directed to appear in person or through your pleader on the aforesaid date at 10:30 A.M., failing which you will be set ex-parte.

Sd/**T.NAGARAJ,**
Advocate, adoni.